క్లుప్తంగా

సమ్మయ్యకు సన్మానం



దేవరుప్పుల: మహాశివరాత్రిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా దుబ్బాక మండలం దోమకొండ కోటలో సినీ హీరో రామ్‌చరణ్ అత్తమామలు కామినేని శోభ, అనిల్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను ఘనంగా సత్కరించినట్లు బృంద ప్రతినిధి సోమరాజు తెలిపారు. ఈ సందర్భంగా చింధు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య బృందం భూకైలాస్ అనే యక్షగాన కళారూపాలకు ముగ్ధులై బృంద సభ్యులు గడ్డం సాంబయ్య, సోమరాజు, రఘుపతి, మురళికృష్ణ, రాసాల ప్రభాకర్ పిల్లిట్ల గోవర్ధన్, మురళి తదితరులు ఘనంగా సన్మానించి ప్రోత్సహకాలను అందజేశారు.

సెల్‌ఫోన్ అప్పగింత



జనగామ: జనగామ మండలం పసరమడ్ల శివారు చంపక్‌హిల్స్ మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)లో గత ఏడాది డిసెంబర్ 11న పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను శనివారం సీఐ రఘుపతిరెడ్డి తిరుమలగిరికి చెందిన బాధితుడు కమిండ్ల మహేష్‌కు అప్పగించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్ రికవరీ చేసి అప్పగించినట్లు చెప్పారు.

వైభవంగా వారకల్యాణం

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వార కల్యాణం వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు హైదరాబాదుకు చెందిన లిఖిత్ సాయి, మౌనిక, సుధాకర్‌చారి, సంధ్య లు ఈవో లక్ష్మీప్రసన్న ఆధ్వర్యాన అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

కొడకండ్ల: ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని విశ్వసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నాయకులు చేరుతున్నారని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం కొడకండ్ల, రామవరం, ఏడునూతుల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు దేశగాని సతీష్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ తండ రమేష్, బొమ్మగాని విక్రంగౌడ్, పాడిశెట్టి వెంకన్నల ఆధ్వర్యంలో పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ నుంకి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, మండల కోఆప్షన్‌సభ్యుడు నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డీసీసీబీ వైస్ చైర్మన్

మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ ప్రజాపాలనతో జననీరాజనం అనివార్యం

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా ప్రజాపాలన చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకీ జననీరాజనం అనివార్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పెద్దమడూరుకు చెందిన బీఆర్ఎస్ తదితర పార్టీ నాయకులు మాజీ వైస్‌ఎంపీపీ గొడిశాల చిన సోమయ్య, మాజీ ఎంపీటీసీ ఆకునూరి ఎల్లయ్య తదితరులు ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, గ్రామ అధ్యక్షుడు పురుషోత్తం, రుద్రోజు భాస్కర్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..



పాలకుర్తి: కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంటామని ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని దర్దేపల్లిలో బీఆర్ఎస్ ఎంపీటీసీ మంద వరలక్ష్మి, భర్త మాజీ సర్పంచ్ మంద సోమయ్య, మాజీ వార్డు సభ్యులు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, జలగం కుమారస్వామి పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తిలో శనివారం త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక జనగామ, చేర్యాల, భువనగిరి, తొర్రూరు కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. సృష్టిలో ప్రతి మనిషికి భగవద్గీత జ్ఞానం తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు. సభ్యులు దేవేందర్, పంచాక్షరీ, రామరాజు, సాయిరాజ్, అశోక్, ఉపేందర్, లింగస్వామి, శంకర్, లత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



జఫర్‌గఢ్: శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



నర్మెట: పంగిడి మల్లన్న స్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



జఫర్‌గఢ్: ఆలయ అభివృద్ధికి విరాళం ఇచ్చిన దాతను సన్మానిస్తున్న నిర్వాహకులు

జఫర్‌గఢ్: మహా శివరాత్రి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.

విరాళం..

మండల కేంద్రంలోని శివాలయ అభివృద్ధి కోసం స్థానికుడు దాంశెట్టి సోమన్న- శ్రావ్య దంపతులు రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. తాతయ్య, అమ్మమ్మ దాంశెట్టి కిష్టయ్య, వజ్రమ్మ, చిట్టిమళ్ల సోమయ్య, రంగమ్మల జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు తెలిపారు.

మల్లన్న పెద్దపట్నం..

మండలంలోని తిమ్మంపేట, కూనూర్ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మల్లికార్జున స్వామి పెద్దపట్నం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని తిమ్మంపేటలోని కొండపై మల్లికార్జున స్వామికి కల్యాణం నిర్వహించడంతో పాటు బోనాలు, పెద్దపట్నం వేశారు. అలాగే కూనూర్‌లో కొమురవెల్లి గుట్టపైన పెద్దపట్నం వేశారు.

పంగిడి మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవం

నర్మెట: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండలంలోని అబ్దుల్‌నాగారం శివారులోని శ్రీ పంగిడి మల్లన్నస్వామి జాతర కనులపండువగా నిర్వహించారు. శనివారం ఒగ్గు కళాకారులు స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఒగ్గు పూజారులు స్వామివారిని గంగస్నానానికి తీసుకెళ్లి పసుపు, కుంకుమలతో పెద్దపట్నం వేసి భక్తుల సన్నిదిలో కమణీయంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షుడు బుట్టి శ్రీశైలం, అపరావరాజు, కాసాని గాలయ్య, కుంభం రమేష్, అపరాప కనకయ్య పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం..

మాఘ బహుళ చతుర్దశిని పురస్కరించుకుని మండలంలోని నాయిని గుట్టపై వెలసిన ఉభయ దేవేరుల సహిత వేంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని శనివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. గత ఐదు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న వార్షిక కల్యాణోత్సవంలో భాగంగా మూడురోజుల జాతర అనంతరం కల్యాణం నిర్వహించుకోవడం ఆనవాయితీ. పురోహితులు ప్రయాగ నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణంలో మాజీ సర్పంచ్ శివరాజ్ గుప్తా, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు..

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె, చిన్నరామన్‌చర్ల, బచ్చన్నపేట గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన రాత్రి వేళ శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. శనివారం స్వయంభూ రాజరాజేశ్వర ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు వేముల వెంకట్‌గౌడ్, ఖలీల్‌బేగమ్, ఎంపీటీసీలు మల్ల నర్సవ్వ, గుర్రాల లలిత, నాయకులు గుర్రాల కరుణాకర్‌రెడ్డి, సిద్దారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

సమ్మేళన సభను విజయవంతం చేయాలి



నర్మెట: మాట్లాడుతున్న రమేష్

నర్మెట/తరిగొప్పుల/ చిల్పూరు/పాలకుర్తి/ దేవరుప్పుల: ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయ సంకల్ప సమ్మేళన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిచంద్ర గుప్త, చిల్పూ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల అధికార ప్రతినిధులు కొల్పుల శంకర్, గడ్డం నరేందర్, మహబూబాద్ నియోజకవర్గ జోనల్ ఇన్‌చార్జ్ అలిసేరి రవిబాబు పిలుపునిచ్చారు. శనివారం వారు వేర్వేరుగా ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. బూత్ అధ్యక్షులే మూలస్థంబాలని, ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి మూడోసారి మోదీ సర్కార్‌ను గెలిపించాలని అన్నారు. సమ్మేళన సభకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విచ్చేస్తున్నందున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఆయా సమావేశాల్లో ధరావత్ రాజు, సాక్కం అనిల్ కుమార్, కొన్నె రాజురమేష్, ఎడవెల్లి నర్సింహారెడ్డి, పబ్బోజు రాంబ్రహ్మచారి, కొన్నె రాజు, పోగుల ఎల్లయ్య, లక్పతి, ముడావత్ రవి, తోట శ్రీనివాస్, వెలిశాల శ్రీనివాస్, కందుకూరి రజనీకర్, తోట రంజిత్, గుజ్జెటి రమేష్, కాసాని సత్తయ్య, తిరుపతి నాయక్, నరసింహ చారి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి వర్గానికి పెద్దపీట వేయాలి



మాట్లాడుతున్న నిత్యానందం

తరిగొప్పుల: రానున్న కాలంలో రాజకీయంగా పద్మశాలి వర్గానికి పెద్దపీట వేయాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మచ్చ నిత్యానందం కోరారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి దేవాలయ చైర్మన్‌గా పద్మశాలి వర్గానికి చెందిన గాలి కృష్ణను నియమించినందుకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోరంతల వీరన్న, మచ్చ యాదయ్య, అంకం ఆనందం, తలకొక్కుల రవి, మదాసు భిక్షపతి, సత్తయ్య పాల్గొన్నారు.

పొలాలకు చేరుకుంటున్న సాగు నీరు..



నీటిని పరిశీలిస్తున్న అధికారులు

లింగాలఘణపురం: మండలంలోని పలు గ్రామాల్లో యాసంగి పంటలు చేతికొచ్చే దశలో ఎండిపోతుండగా రిజర్వాయర్ల నుంచి సాగునీరు పొలాలకు చేరుకుంటుంది. దీంతో రైతుల్లో యాసంగి పంటలపై ఆశలు చిగురిస్తున్నాయి. ఒకవైపు రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి మరోవైపు స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ల నుం చి మండలంలోని గ్రామాలకు సాగునీరు అందనుంది. అశ్వరావుపల్లి నుంచి నాగారం, నెల్లుట్ల. లింగాలఘణపురం, కళ్లెం గ్రామాల రైతుల పొలాలకు సారు నీరు చేరుకుంటుంది. అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధాన కాల్వ గుండా 15 ఎల్ నుంచి నెల్లుట్ల ఎర్రకుంటలోనికి, 16 ఎల్ వద్ద పనులు పూర్తి కాకపోవడంతో 17 ఎల్ నుంచి నాగారం, 18 ఎల్ నుంచి కళ్లెం మీదుగా లింగాలఘణపురం, బండ్లగూడెం చేరుకొనే అవకాశాలు ఉన్నాయి. దీంతో శని వారం నీటి పారుదల శాఖ ఈఈ ప్రవీణ్, డీఈ రవి కుమార్, ఏఈ కె.లక్ష్మణ్‌లు ప్రధాన కాలువతో పాటు 18 ఎల్ వరకు పిల్లకాల్వను కూడా పరిశీలించారు.

ఎట్టకేలకు కాల్వ పూడికతీత మొదలు..

ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌లోనికి వచ్చే ప్రధాన కాల్వ కోమటిగూడెం నుంచి నవాబుపేట వరకు సుమారు 18 కిలో మీటర్లు లైనింగ్ లేకపోవడంతో కూరుకుపోయి, కంపచెట్లు ఎక్కువై నీరు రాలేని స్థితిలో ఉన్న కాల్వను ఎట్టకేలకు కాంట్రాక్టర్ పూడికతీత పనులను చేపట్టారు. దీంతో ఒకటి రెండు రోజుల్లో నవాబుపేట రిజర్వాయర్‌లోనికి కూడా నీరు చేరనుంది. కుందారం, కొత్తపల్లి, వనపర్తి, నేలపోగుల గ్రామాల్లోని రైతులకు మేలు చోటుచేసుకోనుంది.

పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం



జనగామ రూరల్: విద్యార్థులతో ఉపాధ్యాయులు

నర్మెట/లింగాలఘణపురం/జనగామ రూరల్: అమ్మాపురం 1వ అంగన్ వాడీలోని చిన్నారులు శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్‌గా, టీచర్‌గా, ఆయాగా విధులు నిర్వర్తి ంచిన చిన్నారులను సిబ్బంది అభినందించారు. అంగన్ వాడీ టీచర్లు రాంబాయి, తారాబాయి, తల్లితండ్రులు పాల్గొన్నారు. అలాగే లింగాలఘనపురం మండలంలోని నవాబుపేట ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. కాగా, జనగామ పట్టణంలోని అగాపే గుడ్ షెఫర్డ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో పాఠశాల డైరెక్టర్ కె ఎం జాన్, కరస్పాండెంట్ జయమణి, హెచ్‌ఎం రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ

దేవరుప్పుల: రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా జనగామ-సూర్యాపేట రహదారిపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల అనిల్‌కుమార్, ఎస్టీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు సజ్జన్, గణేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు వడ్లకొండ తార, మండల అధ్యక్షురాలు మాలతి తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రేషన్ బియ్యం స్వాధీనం

దేవరుప్పుల: నిరుపేదలకు పంపిణీ చేసిన రేషన్ బియ్యంను దళారులు కొనుగోలు చేసి తరలించేందుకు నిల్వచేయగా పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన సంఘటన శనివారం ధారావత్‌తండాలో చోటుచేసుకుంది. ఎస్సై ఎస్ చెన్నకేశవులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ధారావ్‌తండాకు చెందిన రాజేష్‌నాయక్ పలు గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేసి తన ఇంటి వెనుకాల 60 బస్తాల్లో 20 క్వింటాల్ బియ్యం నిల్వచేసిన సమాచారం మేరకు దాడి చేయగా పరార్ అయ్యాడని, ఈ విషయమై మాజీ ప్రజాప్రతినిధులు రెడ్డిరాజుల రమేష్, బస్వ వెంకన్న సమక్షంలో సీజ్ చేసి సివిల్ సప్లయ్ అధికారుల సూచన మేరకు దేవరుప్పుల డీలర్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరుప్పుల: నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన ఓ ట్రాక్టర్‌ను పట్టుకున్నట్టు ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. మండలంలోని కామారెడ్డిగూడెం వాగు నుంచి ఇదే గ్రామానికి చెందిన పులిపంపుల శివ అనే వ్యక్తి అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా ధర్మగడ్డతండా గ్రామ పరిధి గంగాపురం స్టేజీ వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు అనివార్యమన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపు వెళ్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన సాంబారి శ్రీనివాస్ తీవ్రంగా గాయపడిన సంఘటన స్థానిక రైల్వేస్టేషన్ వద్ద శనివారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఘన్‌పూర్‌కు చెందిన సాంబారి శ్రీనివాస్ సికింద్రాబాద్ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చేందుకు సికింద్రాబాద్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. కాగా, శాతవాహనకు ఘన్‌పూర్‌లో హాల్టింగ్ లేదు. అయితే ఘన్‌పూర్‌లో రైలు కాస్త నెమ్మదిగా వెళ్తుండగా దిగేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు జారి రైలు కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో అతడి రెండు కాళ్లు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వాహన సిబ్బంది అక్కడకు చేరుకోగా పైలట్ శ్రీనివాస్, ఈఎంటీ హరికృష్ణ బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

విద్యుదాఘాతంతో మేక మృతి

దేవరుప్పుల: కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో మేక మృతి చెందిన ఘటన శనివారం పడమటితండాలో చోటుచేసుకుంది. మండలంలోని మాధాపురం రెవెన్యూ పరిధి పడమటితండాకు చెందిన గొర్రెలు, మేకల పెంపకందారుడు కండియానాయక్ చెందిన మేక మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరికి వెళ్లగా విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈ సంఘటనతో బాధిత రైతుకు రూ. 20వేల నష్టం వాటిల్లినట్టు వాపోయాడు.

కాపర్ వైరు చోరీ

బచ్చన్నపేట: ఆలింపూర్ గ్రామ శివారు పరిధిలో రెండు, బచ్చన్నపేట శివారు పరిధిలో ఒక్క ట్రాన్స్‌ఫార్మర్‌లలో కాపర్ వైరు చోరీకి గురైన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలింపూర్‌లో ఎలికట్టె కృష్ణ, రాజు, శ్రీపతి రవి, బచ్చన్నపేట పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ కింద ఎలికట్టె నర్సింహులు, పాతూరి ఎల్లారెడ్డిలకు చెందిన 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులో కాపర్ వైరును దొంగలు అపహరించుకుపోయారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వాటి స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను బిగించాలని కోరారు. ఘటనా స్థలం వద్దకు ఎస్సై కంకల సతీష్, ట్రాన్స్‌కో ఏఈ రాజ్‌కుమార్, లైన్‌మన్ మెతుకు జలేందర్‌రెడ్డిలు వెళ్లి పరిశీలించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



జనగామ: మాట్లాడుతున్న కొమ్మూరి



చిల్పూరు: ముగ్గుల పోటీల్లో మహిళలు



తరిగొప్పుల: సన్మానం పొందిన ఉపాధ్యాయినులు తదితరులు

జనగామ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీసీసీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇందిర ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో కొమ్మూరి అరుణ, కొమ్మూరి దివ్య, మహిళా కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ నీలం పద్మ, నాయకులు పుష్పా రెడ్డి, వంగాళ కళ్యాణి, నిర్మల, జక్కుల అనిత, మున్ని బేగం, విజయలక్ష్మి కాముని జయ, భాగ్యలక్ష్మి, చొక్కారపురమ, వేణు వందన తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు, పరుగుపందెం పోటీలు..

చిల్పూరు/జఫర్‌గఢ్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పంచాయతీ కార్యదర్శి బాపునాయక్ అన్నారు. చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఉమెన్ ఫిట్.. ఇండియా హిట్ కార్యక్రమంలో భాగంగా పరుగు పందెంలు, ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. వీఓ ఎ.సుధ, శోభ, రమ, మానస, వనజ, రేణుక, లక్ష్మి పాల్గొన్నారు. అలాగే జఫర్‌గఢ్ మండలంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద నారీ శక్తి వందన్ ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో యువ కేంద్రం కోఆర్డినేటర్ నవీన్‌యాదవ్, యూత్ లీడర్ రాపర్తి రాజు, మహిళలు బత్తిని నికిత, ముర్గు తిరుమల, నల్లబీం సవిత, రేణుక, స్వప్న, ఎండీ జుబేదా తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

తరిగొప్పుల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బానోత్ రవీందర్, గాదె జోసఫ్ బేబి, కొండ రజని, నీరజ, అన్వర్ సుల్తానా, మచ్చ చిరంజీవులు, యాదగిరి, యూసఫ్ పాషా, నర్సయ్య, అమర్నాథ్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యవర్గం

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాసమల్ల యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు సమావేశమై కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీసెల్ మండల ఇన్‌చార్జ్ జీడికంటి రాజ్‌కుమార్ సమక్షంలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా మారపాక కుమార్, ఉపాధ్యక్షుడిగా కొయ్యడ యాదగిరి ఎన్నికయ్యారు. ఎడ్ల భాస్కర్, బత్తిని మల్లేష్, గోనె సుధాకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి



పనులు ప్రారంభిస్తున్న జగదీష్‌చందర్‌రెడ్డి

రఘునాథపల్లి: గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర సహకారంతో ఇన్‌చార్జ్ మంత్రి నిధులతో మంజూరైన రూ 5 లక్షల సీసీ రోడ్డు పనులు ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల నరేందర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షబ్బీర్‌మియా, గంగిడి లక్ష్మారెడ్డి, పోకల శ్రీనివాస్, చింత నరేష్, ఎండీ గౌస్‌మియా, మేడిపల్లి నరేష్, పులి రామదాసు, గ్యార నాగరాజు, చింత సంపత్, కొత్తపల్లి కిరణ్, పులి కార్తీక్, రమేష్, రాజు పాల్గొన్నారు.

25న రేణుకా ఎల్లమ్మ బోనాలు

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ బోనాలను ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్, గౌడ సంఘం నాయకుడు మోడెం విజయభాస్కర్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రతీ గౌడ ఇంటి నుంచి సోమవారం మధ్యాహ్నం బోనాలు ఆలయానికి తీసుకరావాలని కోరారు. సట్ల లింగయ్య, నారగోని రాజు, మాచర్ల స్వామి, పంతంత రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మోతె వెంకటయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 2 వేల సాయం అందజేశారు. ఆయన వెంట రచ్చ రవీందర్, కొయ్యడ సత్తయ్య, మేక రమేష్, జంగిడి ప్రభాకర్, ఉప్పలయ్య, వెంకటాద్రి, గట్టయ్య ఉన్నారు.

వెంకట్‌రెడ్డి మృతి తీరని లోటు

జఫర్‌గఢ్: మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు బొమ్మినేని వెంకట్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం వెంకట్‌రెడ్డి మృతి చెందాడు. మండల కార్యదర్శి జువారి రమేష్ తదితరులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

సంక్షిప్త సమాచారం

'బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం'

జఫర్‌గఢ్: దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం మూడో సారి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ మండల ఇన్‌చార్జ్ గట్టు కృష్ణగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రామాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ అధ్యక్షత నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.

పరామర్శ

జఫర్‌గఢ్: మండలం కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామ శివారు వడ్డెగూడేనికి చెందిన ఇల్లందుల యాకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ బృందంతో కలసి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, వైస్ చైర్మన్ కొడారి కనకయ్య, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల, కుందారం, వడిచర్ల, జీడికల్ సబ్‌స్టేషన్లలో మరమత్తులు చేయనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఉదయం 9 నుంచి 12లకు మూడు గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు.

దేవరుప్పుల మండలంలో..

దేవరుప్పుల: మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఎఇలు సుధాకర్, రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. దేవరుప్పుల సబ్‌స్టేషన్ పరిధి మున్‌పహాడ్, గొల్లపల్లి, కామారెడ్డిగూడెం, దేవరుప్పులలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకూ, సింగరాజుపల్లి, కోలుకొండ విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధి గ్రామాల్లో ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 12.15 వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు మరమ్మతులకు సహకరించాలన్నారు.

'ఎంపీ టికెట్ ఇందిరకే ఇవ్వాలి'

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరకు ఇవ్వాలని పార్టీ జిల్లా నాయకుడు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్ అన్నారు. డివిజన్‌కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేలా ఇందిర కృషి చేశారన్నారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు గుండె మల్లేష్, చాడ స్వామి, సింగపురం ప్రతీష్, అంగిడి సదానందం, సింగపురం రాజయ్య, అంజి పాల్గొన్నారు.

ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి



బచ్చన్నపేట: భూగర్భ జలాలు అడుగంటడంతో సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు పరిహారం చెల్లించి అన్నదాతలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేటలతో పాటు పలు గ్రామాల్లో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. నాయకులు మిన్నాలపురం ఎల్లయ్య, రామగళ్ల అశోక్, అన్నెబోయిన శ్రీనివాస్, రాజు, సుధాకర్, బాల్‌నర్సయ్య, నాగరాజు, కనుకయ్య, స్వామి పలువురు రైతులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ :
9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేష్ (S.R): 9849921793 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R): 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O): 9032782191